ఓడిపోతామని భయంతోనే నారా లోకేష్ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గ ంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నారా లోకేష్ ఓడిపోతామని భయం తోనే వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య ప్రచార రథంపై దాడి, డ్రైవర్‌ను కొట్టడాన్ని వైసీపీ మంగళగిరి నగర అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు ఖండించారు. శనివారం నగరంలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మునగాల మల్లేశ్వరరావు, ఆకురాతి రాజేష్, సంకే సునీ తాలు మాట్లాడుతూ శుక్రవారం రాత్రి మంగళగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య నగర పరిధిలోని బ్రహ్మానందపురంలో టీడీపీకి చెందిన కొందరు ప్రచార రథంపై దాడి చేసి, వాహన చోదకు డును కొట్టడం ఫ్లెక్సీలు చించడంపై వైసీపీ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ హేయమైన చర్య అని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో 20 వేల ఇల్లు కట్టిస్తామని, హైదరాబాదులోని గచ్చి బౌలి లాగా తీర్చిదిద్దామని నారా లోకేష్ చౌకబారు, అబద్ధ ప్రచారం చేస్తున్నారన్నారు. టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పంలో 30 సంవత్సరాలుగా ఉన్న పంచాయతీ నుంచి మున్సిపాలిటీ గాని, రెవిన్యూ డివిజనల్‌గా చేయలేకపోయారన్నారు. బీసీ మహిళ మురుగుడు లావణ్య రాజకీయ కుటుంబం నుంచి వచ్చా రని స్థానికులని, టీడీపీ అభ్యర్థి నారా లోకేష్ ఎన్నికలు అయిపోగానే హైదరాబాద్ వెళ్తారని ఆయన మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

బాబు సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం

విశాలాంధ్ర-మంగళగిరి : అవినీతి పాలనతో రాష్ట్రం అధోగతి పాలైం దని, చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేదల భవిష్య త్‌కు భరోసా ఇస్తాయని గోవాడ దుర్గారావు పేర్కొన్నారు. మంగళగిరి పట్టణం 6వ వార్డులోని ఏపీఎస్పీ గేటు పరిసర ప్రాంతాల్లో 1,60,164 బూత్ స్థాయిలో శనివారం సూపర్ సిక్స్‌పై ఇంటింటికీ వెళ్ళి ప్రచారం నిర్వహించారు. టీడీపీ వస్తే ప్రతి కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరు తుందో ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. గోవాడ దుర్గా రావు మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాధికార సమితి కృష్ణ బలిజ సభ్యుడు అన్నం నాగబాబు, వార్డు అధ్యక్షులు జొన్నాదుల వెంకట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి కోసం 'రన్ ఫర్ జీసస్'

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళ గిరి నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్వర్యంలో శనివారం ఉదయం ఈస్టర్ పండుగ నేపథ్యంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ నగరంలోని క్రైస్తవ సంఘాలు రన్ ఫర్ జీసస్ పేరిట భారీ ర్యాలీని నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహ సెంటర్ నుంచి రన్ ప్రారంభమై, గౌతమ బుద్ధా రోడ్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్, విజయా డీలక్స్ మీదుగా పాత మంగళగిరి, హుస్సేన్ కట్ట, మిద్దె సెంటర్, చేరుకుంది. దారిపొడవునా భారతదేశంలో సెక్యుల రిజం వర్ధిల్లాలని, మైనా రిటీల హక్కులను కాపాడాలని, చర్చీలపై, పాస్టర్లపై దాడులను అరికట్టాలంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్ర మంలో పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతి నిధులు కొదమల జోసెఫ్, పలగాని తిమోతి, రెవరెండ్ కె.కె.రవి కుమార్, దాసి పాల్ పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి మిస్సింగ్ కేసు నమోదైంది. గుంటూరు జిల్లా, తాడేపల్లి పట్టణం నెహ్రూ బొమ్మ సెంటర్‌కు చెందిన బుర్రముక్కు సాంబిరెడ్డి(50) ఈ నెల 8వ తేదీ శివరాత్రి పండుగ రోజు ఉదయం ఇంట్లో నుంచి వెళ్లినట్లు అప్పటి నుంచి కనిపించడంలేదని సాంబిరెడ్డి భార్య ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు ఈనెంబర్లు తాడేపల్లి పోలీస్ స్టేషన్-08645 272186, కుటుంబ సభ్యులు 9951843275, 9985725064 సంప్రదించాలని కోరారు.

టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్ట ణం 25వ వార్డులో శనివారం తెలుగు దేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి ధూళి పాళ్ల నరేంద్ర కుమార్ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ 6 పథకాల పాంప్లె ట్స్‌ను అంది ంచి ప్రజలకు వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే టీడీపీకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

నేడూ పనిచేయనున్న బీఎస్ఎన్ఎల్ సేవా కేంద్రాలు

విశాలాంధ్ర-గుంటూరు : వినియోగదారుల సౌకర్యార్థం బీఎస్ఎన్ఎల్ సేవా కేంద్రాలు 31వ తేదీ ఆదివారం తెరిచి ఉంటాయని గుంటూరు జనరల్ మేనేజర్ ఎస్.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రకాల టెలిఫోన్ బిల్లులు స్వీకరించబడునని, వినియోగదారులు ఈ సదవకా శాన్ని సద్వి నియోగపరచుకోవాలని కోరారు.

అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళ అరెస్ట్

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణం 28వ వార్డు హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ దగ్గర శనివారం అక్రమంగా మద్యం విక్రయిస్తున్న జొన్నాదుల పద్మను అర్బన్ ఎస్సై ఎం.రాజకుమార్ సిబ్బందితో వెళ్లి ఆమెను అదుపు లోకి తీసుకొని ఆమె వద్ద 9 మద్యం బాటిళ్లను స్వాధీనపరుచుకున్నారు. ఆమెపై కేసు నమోదు చేసి త్వరలో కోర్టుకు హాజరుపరు స్తామని ఎస్సై రాజకుమార్ మీడియాకు తెలిపారు.

ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్‌గా మాజేటి సౌభాగ్యలక్ష్మి



విశాలాంధ్ర-గుంటూరు : ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్‌గా అడ్వకేట్ మాజేటి సౌభాగ్యలక్ష్మి శనివారం జిల్లా కోర్టులో బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లా డుతూ తన ఈ బాధ్యతలు రావడానికి సహకరిం చిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. న్యాయవాద వృత్తికి న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : నియోజకవర్గ పరిధిలోని నడింపాలెం పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలో భాగంగా కారును తనిఖీ చేయగా ఎన్నికల నియమాలను ఉల్లంఘించి పల్నాడు జిల్లా వినుకొండకు చెం దిన షేక్ కాలేషా వలి అను అతను సరియైన పత్రాలు, బిల్లులు లేకు ండా పరిమితికి మించి తీసుకువెళుతున్న లక్ష రూపాయల నగదును గుర్తించి సదరు నగదును తదుపరి చర్యల నిమిత్తము ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ వారు, ఎఫ్ఎస్‌టీ టీమ్ వారు స్వాధీనపరుచుకున్నారు.

సబ్ కార్యాలయంలో పీడబ్ల్యూడీ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియోజక వర్గ స్థాయి పిడబ్ల్యూడి (వికలాం గుల) కమిటి సమావేశం జరిగింది. రాబోవు సాధారణ ఎన్నికల్లో భాగంగా వికలాంగులైన ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక సదుపాయాలు, హోం ఓటింగ్, వికలాంగుల ఓటర్లలో ఓటింగ్ శాతం పెంపొందించుటకు తీసుకోవ లసిన చర్యల గురించి వికలాంగుల సంఘం, ఇతర సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సబ్ కలెక్టర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, విద్యాశాఖాధికారులు, వికలాంగుల సంఘ ప్రతినిధులు, సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్‌డ్ తుపాకులు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించండి

- జిల్లా ఎన్నికల అధికారి వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక కలక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ దూడీతో కలసి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో లైసెన్స్ గన్స్ అప్పగించడంపై శనివారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే యజమానులు తమ లైసెన్స్‌డ్ తుపాకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించవలసి ఉంటుందన్నారు. తుపాకి లైసెన్స్ ఉన్న వారి జాబితా ఇప్పటికే పోలీస్ శాఖాధికారులు సిద్ధం చేయడం జరిగిందని, వారందరికి లైసెన్స్ గన్స్ ఉపయోగించడంపై సమాచారం పంపించడం జరిగిందన్నారు. సరెండర్ చేసిన తుపాకులు ఎన్నికలు ముగిసిన తరువాత సంబంధిత లెటర్ చూపించి తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. లైసెన్స్ తీసుకున్న వారు వీలైనంత త్వరగా తుపాకులను సరండర్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ సుప్రజ్ఞ నిసికేస్, డీఆర్వో పెద్ది రోజా, ఎల్‌డి ఎం.మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి గణియా మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గంలోని 286 మంది బూత్ లెవెల్ అధికా రులు, 28 మంది సూపర్‌వైజర్లు, 25 మంది సెక్టార్ అధికారులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసి పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు పటిష్టంగా అమలు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించ వద్దని, పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపు తాత్కాలిక పార్టీ కార్యాలయాలు తెరవకుండా చూడాలని, ఎవరైనా అనుమతులు లేకుండా తాత్కాలిక పార్టీ కార్యాల యాలు ప్రారంభించినట్లయితే, తక్షణమే రిటర్నింగ్ అధికారి వారికి తెలియజేయాలని ఆదేశిం చారు. ప్రతి బీఎల్వో దగ్గర రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, వారి సెక్టార్ అధికారులు దగ్గరలోని పోలీస్ స్టేషన్ వివరాల సమాచారం అందుబాటులో ఉంచుకో వాలని తెలిపారు. బీఎల్వోలు ఎటువంటి ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని, ఏ రాజకీయ నాయకులు, ఏ పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా గ్రూపులలో మెంబరుగా కూడా ఉండకూడదని తెలియజేశారు. ఓటర్ల జాబితాపై పూర్తి సమాచారం జనవరి 22వ తేదీన తుది జాబితా ప్రచురణ తర్వాత జరిగిన చేర్పులు, తొలగిం పులు మార్పులపై సమగ్రంగా అవగాహన ఉండాలని, 85 సంవత్సరాలు పైబడిన వారు, ఓటర్ల జాబితాలో మార్క్ చేసిన దివ్యాంగుల వివరాలు రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని తెలియజేశారు. బూత్ లెవెల్ అవేర్నెస్ గ్రూప్ ద్వారా ఓటర్లకు నైతిక ఓటింగ్‌పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. తదుపరి పోలింగ్ కేంద్రా లలో ఉన్న మౌలిక సదుపాయాలపై సమీక్ష జరిపారు.

స్ట్రాంగ్ రూముల్లో తగిన ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలి

- జీఎంసీ అధికారులకు ఆదేశించిన కమిషనర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర-గుంటూరు : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈవిఎంల కమిషనింగ్, పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల్లో తగిన ఏర్పాట్లు తక్షణం చేపట్టాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి పట్టణ, ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఏసీ కాలేజీలోని మీటింగ్ హాలు, తరగతి గదులను ఈవీఎంల కమిషనింగ్, పంపిణీ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల కోసం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీ లించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో వినియోగించే ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్, పంపిణీ కేంద్రాలను స్థానిక ఏసీ కాలేజీలో ఏర్పాటు చేయనున్నామని, అందుకు తగిన ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. కళాశాల ప్రతి నిధులను ఎప్పటి వరకు కళాశాల జరుగుతుంది. ఎన్ని తరగతి గదులు మీటింగ్ హాల్స్ ఉన్నాయి. మౌలిక వసతులు, పార్కింగ్ తదితర అంశాలను అడిగి తెలుసు కున్నారు. ముఖ్యంగా ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను ఆయా విభాగాల ఉన్నతాధికారులు, ఏఆర్ ఓలు ప్రత్యక్ష పరిశీలన చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఆర్‌ఓలు సునీల్, భీమరాజు, వెంకటలక్ష్మి, సెక్టోరల్ అధికారి శ్రీధర్, ఈఈ సుందరరామిరెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, మేనేజర్ ఎస్ఎన్ ప్రసాద్, సర్వేయర్ లోకేష్, జీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర-గుంటూరు : పండ్ల మార్కెట్, పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని గుంటూరు పార్ల మెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మ సాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని స్థానిక లాలాపేట, పండ్ల మార్కెట్, బంగారపు కోట్ల బజార్ తదితర ప్రాంతాల్లో పెమ్మసాని, తూర్పు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్‌తో కలిసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు వర్తక వ్యాపారులను కలిసిన ఆయన టీడీపీ ప్రభుత్వం వస్తే ఏం చేయదల్చుకుంది అన్న అంశంపై అందరికీ అవగాహన కల్పించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో భాగంగా సూపర్ సిక్స్‌లోని పథకాలను అందరికీ వివరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ గుంటూరులో పలు సమస్యలు ఉన్నాయని, టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ముస్లింలకు అండగా ఉంటా:

ముస్లిం సోదరులకు అండగా ఉంటానని, ఏ కష్టం వచ్చినా పెమ్మసాని చూసుకుం టారు అనే ధైర్యం కల్పిస్తానని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు స్థానిక పొన్నూరు రోడ్‌లో గల లాల్ తలాబ్ మసీదులో జరిగిన రోజా విరమణ కార్యక్రమంలో పెమ్మసాని శనివారం పాల్గొన్నారు. మసీద్ మౌలానాలతో కలిసి నమాజ్‌లో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి రోజా విరమణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలతో ముస్లిం సోదరులు పాటించే నియమ నిబంధనలు మానవాళికి మార్గదర్శకమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ కూడా పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్య స్తంగా ఉందని, పట్టణం విస్తరిస్తున్న స్థాయిలో కార్మికులు లేకపోవడం వలన దోమల బెడద ఎక్కువగా ఉందని, వాటి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని వైసీపీ కౌన్సిలర్లు కోరారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కౌన్సిల్ హాలులో ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ఆధ్వర్యంలో జరిగింది.. సమావేశంలో మొదటి అంశం చదవడం పూర్తికాగానే జీవో నెం.279 అమలులో ఉందా లేదా అనేది తెలియజే యాలని కౌన్సిలర్ రామయ్య కోరారు. అమలులో లేదని కమీషనర్ బండి శేషన్న తెలిపారు. కార్మికులు తగిన సంఖ్యలో లేకపో వడం వల్ల వార్డులో నిర్వాహణ పనులు నిలిచిపోతున్నాయని రామయ్య అన్నారు. వాటి పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తన వార్డులో పంట కాలువ పనులు జరగడం లేదని27వ వార్డు టీడీపీ కౌన్సిలర్ బోయపాటి అరుణ ఆరోపించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వార్డులలో పర్యటించ లేకపోతున్నామని ఛైర్‌పర్సన్ తాడి బోయిన రాధిక చెప్పారు. కార్మికులను వార్డులకు పంపుతా మని వారితో పనులు చేయించుకోవాలని సూచించారు. అయినా బోయపాటి అరుణ శాంతిం చక వాదనకు దిగడంతో టిడిపి కౌన్సిలర్ అన్నం పిన్నారావు సర్దిచెప్పారు. ఆయన ఆమె గొడవ చేస్తుండటంలో వైఎస్సార్ సిపి కౌన్సిలర్లు హామీ ఇచ్చినా ఎందుకు గొడవ చేస్తున్నావు అంటూ ప్రశ్నించారు. వారి మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. అనంతరం అజెండా లోని అంశాలు చదవడం పూర్తికాగానే అన్ని అంశాలను ఆమోదిస్తున్నట్లు ఛైర్‌పర్సన్ ప్రకటించి సమావేశాన్ని ముగిం చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనూష, ఇన్‌చార్జ్ ఎం.ఈ. శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్ నిర్ణయం హర్షణీయం

విశాలాంధ్ర-దుగ్గిరాల : రెండేళ్ల తర్వాత వచ్చే రాజ్యసభ ఎన్నికల్లో ముస్లింను రాజ్యసభకు పంపుతానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. శనివారం దుగ్గిరాలలోని ముర్తుజానగర్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడారు. కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌ను రాజ్యసభకు పంపుతాననడం ముస్లింల సంక్షేమంపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముస్లిం మైనార్టీల అభ్యున్నతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ద్వారానే సాధ్యపడిందన్నారు. సీనియర్ నాయకుడిని అని చెప్పుకునే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పాలనలో ముస్లింలు ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబాటుతనంను అనుభవించారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి ముస్లింల సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. ప్రస్తుత ఎన్నికల్లో ఏడు ఎమ్మెల్యే స్థానాలను కేటాయించడం చారిత్రాత్మకమని అన్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు, ఒక ఉప ముఖ్యమంత్రిని నియమించడంతో పాటు అనేక నామినేటెడ్ పదవుల్లోను రాజకీయ ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. మేలు చేసిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి వెంటే ముస్లిం మైనార్టీలు నడుస్తారని తెలిపారు.

మహిళలు మనోధైర్యంతో ముందుకు వెళ్ళాలి

విశాలాంధ్ర-గుంటూరు : కిరణ్ మజుందర్ షా, ఇంద్ర నూయి వలె మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పెదపలకలూరులోని విజ్ఞాన్ నిరుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఫర్ ఉమెన్ కాలేజీలో శనివారం జరిగిన పరిచయ కార్యక్రమానికి డాక్టర్ పెమ్మసాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు భవిష్యత్తులో ఏ బాధ్యతలు చేపట్టిన ప్రతి అంశంలోను నెంబర్ వన్‌గా ఎదగాలని సూచించారు. తాను ఈరోజు ఇంత హుందాగా ఉండడానికి తన తల్లి, భార్య ప్రధాన కారణమని తెలిపారు. అతి తక్కువ మంది మహిళలు మాత్రమే దేశంలో ప్రెసిడెంట్ స్థాయికి వెళ్ళగలుగుతున్నారని, ఒకవేళ వెళ్లిన ఎక్కువ చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా అన్నారు. ఓటు హక్కు తొలిసారి ఉపయోగించుకునే ముందు మహిళలు ఒక్కసారి ఆలోచించి అభివృద్ధికి ఉపయోగపడే నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ మహిళలకు ఆస్తి హక్కును ఎన్టీఆర్ అందిస్తే చంద్రబాబు నాయుడు మహిళా సాధికారికతను అందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ కొర్రపాటి నాగేశ్వరరావు, ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కూర్మనాథం తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కూటమి ఓటమి ఖాయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఓటమి ఖాయమని ప్రభుత్వ విప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఏకమైనా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సొంతం చేసుకుంటుందని పేర్కొన్నారు. అందుకు గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థుల గెలుపే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలిచిన కాసు వెంకటరెడ్డి, ఇతర పదవుల్లో గెలిచిన న్యాయవాదులు, వైసీపీ జిల్లా లీగల్ సెల్ నాయకులు స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న క్యాంప్ కార్యాలయంలో లేళ్ళ అప్పిరెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అప్పిరెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు పోలూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా ఎన్నికైన కాసు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గౌరీ శంకర్, మొండితోట శ్రీను, బాబు, కృష్ణారెడ్డి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో రన్ ఫర్ జీసస్

విశాలాంధ్ర-తాడికొండ : మండల ఫెలోషిప్ పాస్టర్స్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన తాడికొండలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం జరిగింది. యేసుతో నడుస్తాం, యేసుతో జీవిస్తాం, యేసును ప్రార్థిస్తాం అంటూ పురవీధుల్లో కలియతిరిగారు. ఫలించు ద్రాక్షావల్లి చర్చి నుంచి ట్యూబ్ లైట్ సెంటర్ వరకు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నాదెండ్ల యోహాను, ప్రసాద్ రావు, జకరయ్య, స్వామియేలు, సంకురు రాజు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, పార్టీ ముఖ్యనేతలతో ఎన్నికల అధికారి సమావేశం

విశాలాంధ్ర-తుళ్ళూరు : త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు విధులు నిర్వర్తించాలని ఎన్నికల అధికారి (ఆర్వో) గంగరాజు కోరారు. మండల కేంద్రమైన తుళ్లూరులోని సాయిబాబా కళ్యాణ మండపంలో శనివారం వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశ మయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఖచ్చి తంగా పాటించాలని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళి గురించి వివరించారు. గ్రామ మాజీ సర్పంచ్ ఇందుర్తి నరసింహా రావు మాట్లాడుతూ టిడ్కో గృహాలపై ఉన్న రంగులను తొలగించాలని ఎన్నికల అధికారిని కోరారు. దీనిపై ఆర్వో స్పందిస్తూ భారీ భవనాలపై రంగులను తొలగించడం సాధ్యం కాదని, ఈ విషయమై జిల్లా స్థాయిలో కలెక్టర్ సమక్షంలో చర్చించడం జరిగిందని చెప్పారు. వెంకటపాలెంకు చెందిన అన్నూరి జక్రయ్య మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయన్న విషయం ఆర్వో దృష్టికి తీసుకువచ్చారు. తగు చర్యలు తీసుకుంటామని, అలాంటి ఓట్లను తొలగిస్తామని చెప్పారు. తుళ్లూరుకు చెందిన కంతేటి బ్రహ్మయ్య మాట్లాడుతూ తాను బీజేపీ నేతనని, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పిలిస్తే అంగన్‌వాడీలు రారని, వైసీపీ వారు పిలిస్తే పరిగెత్తుతూ వస్తారని అనడంతో అంగన్‌వాడీలు తీవ్ర ంగా స్పందించారు. దీంతో సదరు బీజేపీ నాయకుడు తొందరలో పొరపాటున అన్నానని అనడంతో అంగన్‌వాడీలు మెత్తబడ్డారు. ఆర్వో కలుగజేసుకొని వలంటీర్లు, అంగన్‌వాడీ తదితరులు ఎన్నికల విధులు నిర్వహణపై ఏ విధంగా మెలగాలో ఎన్నికల కమీషన్ సూచనలు చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, తహశీల్దార్ సుధీర్, ఎంపీడీవో శివన్నారాయణ, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

క్రీస్తు బోధనలు ఆచరణీయం

విశాలాంధ్ర-గుంటూరు : ఏసు ప్రభువు బోధనలు ఎప్పటికీ ఆచరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు పట్టణంలో శనివారం రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మార్కెట్ సెంటర్‌లోని వెస్ట్ ప్యారిష్ చర్చి నుంచి ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్, పట్టాభి పురం రోడ్డు నుంచి బృందావన్ గార్డెన్స్, ఎన్టీఆర్ స్టేడియం, లక్ష్మీపురం రోడ్డు మీదుగా నార్త్ ప్యారిష్ చర్చి వరకు కొనసాగింది. ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చారు. అనంతరం నార్త్ ప్యారిష్ చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ క్రైస్తవ ఆధ్యాత్మిక ర్యాలీకి హాజరుకావడం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. సువార్త సందేశాన్ని చేరవేస్తూ రన్ ఫర్ జీసెస్ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నీతికోసం హింసను అనుభ వించిన వారిదే దేవుని రాజ్యం అని క్రీస్తు బోధించారని తెలిపారు. శాంతి, సహనం, ఆదర్శవంతమైన జీవనం.. వీటన్నింటిని ప్రభువు ప్రజలకు నేర్పారని పేర్కొన్నారు. క్రీస్తు మార్గంలో పయనిస్తే ప్రపంచశాంతి సాధ్యమవు తుందని వెల్లడించారు. కార్యక్రమంలో గుంటూరులోని క్యాథలిక్, ప్రొటెస్టెంట్స్‌కు చెందిన మత పెద్దలు, పాస్టర్లు, బిషప్‌లు, క్రైస్తవులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర-గుంటూరు : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాజ కీయ పార్టీలు ప్రచార కార్యక్రమానికి సంబంధించిన కంటెంట్లను మీడియా సర్టిఫికేషన్ మోనిటరింగ్ కమిటీ నుంచి ప్రీ సర్టిఫికేషన్ కోసం నిర్ధీత దరఖా స్తులు సమర్పించి అనుమతులు తప్పక తీసుకోవలసి ఉందని జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కలక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన మీడియా సర్టిఫికేషన్ మోనిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రచార కార్యక్రమ ప్రీ సర్టిఫికేషన్ కోసం పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించడం జరిగింది. హాజరైన దరఖాస్తుదారుల సమక్షంలో ప్రచార కార్యక్రమాల అనుమతి కోసం వారు పెట్టుకున్న దరఖాస్తులను వారి సమక్షంలో పరిశీలించి ఎన్నికల నియమావళి పరిధిలో ఉన్న వాటిని ఆమోదిం చడం జరిగింది. రాజకీయ పార్టీల ప్రచారానికి సంబంధించి ప్రీ సర్టిఫికేషన్ జారీ చేసేందుకు ఎలక్షన్ కమీషన్ వారు జారీ చేసిన నిబంధనలకు లోబడి ఉండాలని తెలిపారు. ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సి ఉందని జిల్లా ఎన్నికల అధికారి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీఎంసీ సభ్యులు ఆర్డీఓ పి.శ్రీఖర్, నోడల్ అధికారి గాలి దేముడు, ది హిందూ స్పెషల్ కరెస్పాండంట్ ఎం.సాంబశివ రావు, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ రమేష్ చంద్ర, ఉప సంచాలకులు సమాచార పౌర సంబంధాల శాఖ అబ్దుల్ రఫీక్ పాల్గొన్నారు.

మళ్ళీ జగన్ సీఎం అయితేనే గడపగడపకు వైద్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్య మంత్రి అయితేనే గడపగడపకు మెరు గైన వైద్యం, విద్య, అవ్వా తాతలకు 1వ తేదీన పెన్షన్ ఇతర సంక్షేమ పథకాలు అందుతాయని రాష్ట్ర ప్రజలు దృఢంగా నమ్ముతున్నట్లు గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్.నూరి ఫాతిమా పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గంలోని 15వ డివిజన్ కొబ్బరి కాయల సాంబయ్య కాలనీ, కిడంబి నగర్ నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా గడప గడపకు తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని, రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి, గుంటూరు తూర్పులో తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ రామన బోయిన అజయ్ యాదవ్, వైసీపీ నాయ కులు మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మురళీ, గుదెనాగేశ్వరరావు, నరసింహారావు, పఠాన్ జానీ, నన్నే భాయ్, అంజిరెడ్డి, సిద్ది వెంకటేశ్వర్లు, రాంబాబు, గోపి చెంచయ్య, మస్తాన్, షెర్ఫుద్దీన్, నాని, తాటి హనుమంతరావు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలుపై ప్రత్యేక తనిఖీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డ్రైవింగ్ లైసెన్స్ లేని, సైలెన్సర్లు మార్పులు చేసుకున్న ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంగా వాహ నాలు నడుపుతున్న సందర్భంగా ఆర్‌టీఏ, పోలీస్ విభాగం అధికా రులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టినట్లు గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్. కరీం తెలిపారు. ద్విచక్ర వాహనాలను నడుపుతున్న కొందరు యువకులు లక్ష్మీపురం మెయిన్ రోడ్డు నందు విచక్షణా రహితంగా వాహనాలను నడుపుతూ అంతివేగం, స్నేక్ డ్రైవింగ్, మల్టీహారం, సైలెన్సుల్లో మార్పులు చేసుకుని నగర వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్న సమాచారంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నట్లు ఆయన పేర్కొన్నారు. అనుమతి లేని సైలెన్సర్ మార్పులు చేసుకున్న వారి..డ్రైవింగ్ లైసెన్స్ లేని మొత్తం 45 ద్విచక్ర వాహనాలుపై కేసులు నమోదు చేసి సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ డీఎస్పీ నాయుడు, ఆర్టీఓ గోపాల్, తెనాలి ఆర్టీఓ ప్రసాద్, ఎంవీఐలు మల్లేశ్వరి, గంగాధర్ ప్రసాద్, సౌజన్య, రాఘవరావు, మధుసూధనరావు, ట్రాఫిక్ సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్

- ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డీకే



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జీవన నైపుణ్యాలు విద్యార్థినీ, విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు దోహదపడతాయని స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్, సైకాలజిస్ట్, ఇన్‌స్పైరింగ్ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ దేవరపల్లి కొండలరావు (డీకే) అన్నారు. శనివారం స్కోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీజీహెచ్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ రాధిక అధ్యక్షతన జీజీహెచ్‌లోని శుశృత హాలులో నిర్సింగ్ విద్యార్థినీ, విద్యార్థులకు 'జీవన నైపుణ్యాలు-మహిళల ఆత్మ రక్షణ' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో తన్ను తాను తెలుసుకోవడంతో పాటు ఎదుటి వారితో మానవ సంబంధాలు కలిగి ఉండటం అనేది గొప్ప విషయమన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న వారు నేడు ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలియజేశారు. ఎటువంటి ఆందోళనలకు గురికాని వారు ప్రస్తుత సమాజంలో ప్రశాంతంగా జీవించగలు గుతారని సూచించారు. మహిళలుపై దాడులు పెచ్చురిల్లిపోతు న్నాయని, ఈ నేపథ్యంలో వాటిని ఎదుర్కోవాలంటే మహిళలకు స్వీయ రక్షణ అవసరమ న్నారు. కాలేజ్ ప్రిన్సిపాల్ రాధిక మాట్లాడుతూ డాక్టర్ కొండలరావు విద్యార్థినీ, విద్యార్థులకు ఉపయోగపడే జీవన నైపుణ్యాలను..మహిళలకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పించడం గొప్ప విషయమని కొనియాడారు. అలాగే స్కోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను కూడా ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ ఉద్యోగి మద్దు ప్రేమ్‌జ్యోతి బాబు, లక్ష్మీ, చంద్రకళ, అనసూయ, పద్మజ, వర్ధిని, వెంకట కుమారి, తజానీస్సా, నర్సింగ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అనారోగ్యంతో ఉన్నవారిని పరామర్శ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని లేమల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మేకల మోహన్ అనారోగ్యంతో హాస్పటల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు. శనివారం పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ మేకల పెద్ద చెంచు గుండె ఆపరేషన్ చేయించుకొని హాస్పటల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించారు. అనంతరం మండలంలోని దిడుగు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంచినేని నరేష్ అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని నరేష్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు.

వైసీపీ బీసీ సెల్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడిగా పూజల రామయ్య

విశాలాంధ్ర-రెంటచింతల : వైసీపీ బీసీ సెల్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమించిన రెంటచింతల మండల సీనియర్ నేత పూజల రామయ్యకు జిల్లా, నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నేతలు, కార్యకర్తల నుంచి అభినందనల పరంపర కొనసాగుతోంది. వైసీపీ మండల అధ్యక్షుడిగా గత ఏనిమిది సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి కృషిచేసి విశేష సేవలందించిన పూజల రామయ్యకు జిల్లా స్థాయి పదవిలో పార్టీ అధిష్టానం నియమించడం కార్య కర్తల్లో నూతనోత్సాహం పెల్లుబికింది. ఈ మేరకు ఆయన ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే నుంచి నియామక పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి, పల్నాడు జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమామహేశ్వర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, బుగ్గల సైద తదితరులు పాల్గొన్నారు.

జూలకంటి బ్రహ్మారెడ్డిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర-మాచర్ల : బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో చిరుమామిళ్ల మధుబాబు, యనమల కేశవరెడ్డి, విద్యాధరణి మురళి, టౌన్ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, జనసేన నాయకులు నక్షత్రపు ప్రసాద్ పట్టణంలోని 20వ వార్డులో పర్యటించారు. అభివృద్ధి సంక్షేమం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. మాచర్ల నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందాలంటే జూలకంటి బ్రహ్మారెడ్డిని, నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి లావు కృష్ణదేవరాయలును గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో నర్రా గురవారెడ్డి, కెమెరా శివ, మాదినేటి శాంతి, ఖమ్మంపాటి చంటి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులుగా పెండ్యాల శ్రీనివాసరావు

విశాలాంధ్ర-అమరావతి : ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పెదకూర పాడు నియోజకవర్గ అధ్యక్షు లుగా శనివారం అమరావతిలో పెండ్యాల శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. వారిని గౌరవాధ్యక్షులు బెల్లం సుబ్బారావు రాంబాబులు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యక్షులుగా బయ్యవరపు నరసింహారావు, పరగటి రాజులు, సలహాదారులుగా మందడపు శ్రీనివాసరావు, సెక్రటరీగా సురేష్, ట్రెజరరీగా చిరంజీవి, కార్యవర్గ సభ్యులుగా భూక్యా రామాంజనేయులు నాయక్, గూడూరు ప్రసాద్, బొంతా కోటేశ్వర రావు, హనుమాన్, పోతురాజు కాటమరాజు, షేక్ బాబు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా పని చేస్తుందని ఆయన అన్నారు. నిజాన్ని నిర్భయంగా చెప్పిన వాడే నిజమైన జర్నలిస్ట్ అని శ్రీనివాసరావు అన్నారు. కలసి ఉంటే కలదు సుఖమని ఆనాడు తెలిపిన మహానుభావుడు గుర్తు వేసుకుంటూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఐక్యతతో నిజాన్ని నిర్భయంగా రాసి నేడు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చిత్తశుద్ధితో ప్రతి ఒక్క విలేకరి పని చేయాలని శ్రీనివాసరావు కోరారు.

రాక్షస పాలన సాగనంపాలి

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల పరిధిలోని బుచ్చిపాలెం, రామాపురం గ్రామాలలో పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ గెలిపించాలంటూ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన సాగనంపాలన్నారు. జరగబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్, ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణ దేవరాయలును గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళ నేతలు కె.పద్మావతి, సరిపుడి కుమారి, జి.లీలావతి, ఎస్కే ముంతాజు, నూర్జహాన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

500 మందికి 'షీర్ కూర్మా' పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉపవాస దీక్షల వల్ల జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉండొచ్చని హోప్ విన్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ నజీరుద్దీన్, డైరెక్టర్, గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తాన పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న వారికి డాక్టర్ నజీరుద్దీన్, డాక్టర్ షమ సుల్తాన వండిన షీర్ కూర్మాను సుమారు 500 మందికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపవాస దీక్షలో ఉన్న వారికి ఈ విధంగా అందజేయడం వల్ల ఎంతో పుణ్యఫలమని, ఈ నేపథ్యంలో వండిన షీర్ కూర్మాను అందించినట్లు తెలిపారు. ఖురాన్ సిద్ధాంతం మేరకు తాము సంపాదించిన దానిలో పేదవారికి దాన ధర్మాలు చేయటం అనేది ఒక ప్రత్యేకత అని, రంజాన్ నెలలో ఇలా దాన ధర్మాలు చేయటం వలన నిరుపేదలు కూడా పండగ పూట సంతోషంగా ఉంటారని ముస్లిం పెద్దలు చెప్తుంటారని వారు పేర్కొన్నారు.

మెల్లంపూడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మురుగు లావణ్య

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య శనివారం సాయంత్రం మెల్లెంపూడి గ్రామంలోని గంగానమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. లావణ్య మాట్లాడుతూ ఫ్యాను గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైసీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, మెల్లంపూడి గ్రామ అధ్యక్షులు బొమ్మారెడ్డి రాజా రామిరెడ్డి, దొంతిరెడ్డి వెంకట శివరామకృష్ణ రెడ్డి, ఉయ్యూరు శివరామిరెడ్డి, దొంతిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లంకమోడు వాసులకు తాగునీటి కష్టాలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండలం నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ సమీపంలోని లంకమోడులో గత 15 రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. త్రాగు నీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రంజాన్ మాసం కావడంతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు తాగునీటి కష్టాలు పరీక్ష పెడుతున్నాయి. అరకొరగా వచ్చే కొద్దిపాటి నీటిని బేసిన్ అడ్డుగా పెట్టి మహిళలు బిందెలలో నింపడం కాలనీలో నీటి సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. నీటిలో మట్టి, మురుగు, గుడ్డ ముక్కలు వస్తున్నా అదే నీటిని తాగుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలకృత్యాలకు కూడా క్యాన్ నీటిని కొనుక్కోవాల్సి వస్తుందని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. మండుటెండలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలకు తాగునీటి సమస్య సవాలుగా మారింది. సమస్యపై అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇఫ్తార్ విందులో టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లలో శుక్రవారం రాత్రి టీడీపీ ఆధ్వర్యంలో రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నరసరావుపేట పార్ల మెంట్ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లా డుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని అన్నారు. టీడీపీపై ప్రజలలో రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థులు గెలుపొంది అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల కోటేశ్వర రావు, కొల్లి బ్రహ్మయ్య, లింగా వెంకటేశ్వర్లు, జల్లిపల్లి శేషమ్మ, చిరుమామిళ్ళ బ్రహ్మయ్య, మాదినీడి శ్రీనివాసరావు, పొనుగోటి సాంబశివరావు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిలో ఎన్నారైలు, తానా పాత్ర ఎనలేనిది : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ప్రవాస భారతీయులు, మరీ ముఖ్యంగా అమెరికాలో ఉంటున్న ఎన్నారైల పాత్ర ఎనలేనిదన్నారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అమెరికాలో అతి పెద్ద తెలుగు సంఘంగా ఉన్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం - తానా మొదటి నుంచి కూడా ఈ విషయంలో ఎంతో ప్రత్యేకంగా నిలుస్తోందన్నారు. ఖండాంతరాల దూరంలో ఉన్నప్పటికీ మాతృభూమిపై మమకా రాన్ని మరిచి పోకుండా అన్ని విషయాల్లో ఇక్కడి వారికి అండగా నిలుస్తుంటారని, వారి సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. కొద్దిరోజు లుగా ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న నిరంజన్‌ను వినుకొండకు ఆహ్వానించారు జీవీ. ఆహ్వానం మేరకు వినుకొండ వచ్చిన నిరంజన్‌కు జీవీ ఆంజనే యులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు సాదర స్వాగతం పలికారు. నిరంజన్‌ను శాలు వాతో సత్కరించారు. ఉచిత వైద్య, కంటి చికిత్స శిబిరాలు, కేన్సర్ బాధితులకు అండగా ఉండడం, రైతులకు అవసరమైన యంత్ర పరికరాలు, పేద విద్యార్థులకు తోడ్పాటు, ఉపకార వేతనాలు, మహిళలకు కుట్టుమిషన్లు, వికలాం గులకు ట్రై సైకిళ్లు వంటి వాటిని పెద్దఎత్తున పంపిణీ చేస్తున్నట్లు నిరంజన్ తెలిపారు. తర్వాత మాట్లాడిన మక్కెన మల్లికార్జునరావు తానా సేవా కార్యక్రమాల్లో ఈ ప్రాంతానికి ప్రాధాన్యమిస్తే కరవుపీడిత పల్నాడుకు ఎంతో మేలుచేసినట్లు అవుతుందన్నారు.

నిరుపేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : బాలాజీ నగర్‌లో సంవత్సరాల తరబడి నివాసముంటున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని ఏపీఆర్ఎస్ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్తాఫ్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం ఆయన బాలాజీ నగర్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికుల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు అందాయి. ఎన్నో సంవత్సరా లుగా నివాసముంటున్నప్పటికీ తమకు ఇళ్ల పట్టాలు కూడా మంజూరు చేయలేదని, కనీస మౌలిక వసతులు కూడా లేని పరిస్థితి ఉందని అన్నారు. వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి ఎదుర్కోవలసి వస్తుందని వారు అల్తాఫ్ దృష్టికి తీసుకువచ్చారు. షేక్ అల్తాఫ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వారి సంక్షేమాన్ని పెడచెవిన పెట్టడం దారుణమన్నారు. సమర్ధ వంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించలేని తెలుగుదేశం పార్టీ, ప్రజా సంక్షేమం పట్టని అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన రీతిలో ఓటు అనే ఆయుధం ద్వారా గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఏపీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వాలి

విశాలాంధ్ర-మంగళగిరి : స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ ఉప ప్రధాని, దళిత, బడుగు, అణగారిన ప్రజల కోసం పోరాటం చేసిన జాతీయ నాయకులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న బిరుదును ప్రకటించాలని వైసీపీ సీనియర్ దళిత నాయకులు ఈపూరి ఆదాం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరి నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈపూరి ఆదాం, శెవల థామస్ మాట్లాడుతూ కేంద్రంలో ఉప ప్రధానితో పాటు వ్యవసాయ, ఆరోగ్య, రక్షణ శాఖల మంత్రిగా పనిచేసే భారత దేశంలో ఒక ముద్ర వేసుకొని జాతీయ నాయకులుగా పేరు తెచ్చుకున్న బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ఇవ్వకుండా ప్రజల కోసం తక్కువగా పనిచేసే తక్కువ గుర్తింపు పొందిన ఎందరికో భారతరత్న ఇవ్వడం జరిగిందన్నారు. కానీ అన్ని అర్హతలు కలిగిన బాబు జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రధానమంత్రి మోదీని ఆదామ్ డిమాండ్ చేశారు. వైసీపీ గుంటూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కట్టెపోగు ఉదయ భాస్కర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన దళితుల వర్గాల ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయులైన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే జయంతులు ఉన్నందు వలన దళిత ఆత్మగౌరవ మాసంగా ఏప్రిల్ నెలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు వేసిన ముసుగులను తొలగించాలని ఎన్నికల కమీషన్‌కు ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు శావల థామస్, ముదిగొండ ప్రకాష్, విక్టరీ ఇమ్మానుయేలు, డి.శ్రీకాంత్, బి.కిషోర్, వి.రజనీకాంత్, ఇ.రమేశ్, పి.సమూయేలు, పులివర్తి రాంబాబు పాల్గొన్నారు.

పేద మాదిగలను చిన్నచూపు చూస్తే ఊరుకోం

విశాలాంధ్ర-తాడేపల్లి : రాయలసీమ ప్రజాగళం సభలో చంద్రబాబు, టిప్పర్ డ్రైవర్‌కి జగన్ ఎమ్మెల్యే సీటు ఇచ్చారని అవహేళనగా మాట్లాడిన తీరు చంద్రబాబుకి పేద మాదిగల పట్ల తనకున్న చులకన భావాన్ని యావత్తు దళిత సమాజం తీవ్రంగా ఖండిస్తుందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విద్యావంతుడైన మాదిగ కులానికి చెందిన వీరాంజనేయులు పొట్టకూటి కోసం డ్రైవర్ వృత్తి చేయడం నేరమా? పేద విద్యా వంతులు, డ్రైవర్‌లు చట్టసభల్లోకి వెళ్ళకూడదా అని చంద్రబాబుని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు, పెద్ద మాదిగనౌతానని, మోసం చేసిన తీరు, ఎస్సీలలో ఎవరైనా పుడతారా అని, బీసీల తోకలు కత్తిరిస్తా అని అన్నందుకు ఏవిధంగా మాదిగలు, దళితులు, బీసీలు బుద్ధిచెప్పారో మర్చిపోక ముందే మరోసారి చంద్రబాబు తన మనసులో పేదలు అణగారిన కులాల పట్ల అయనకు ఉన్న స్వభావం అర్థం అవుతుందని అన్నారు. టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయలు మాదిగను అవమానించిన చంద్రబాబు తీరుపై మందకృష్ణ నోరు విప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీకి ఎమ్మార్పీఎస్ మద్దతు ఉపసంహ రించుకోవాలని మందకృష్ణకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

రంజాన్ ఉపవాసం పరమ పవిత్రం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : నిగ్రహంతో కూడిన ఆధ్యాత్మిక చింతనే ఉపవాస దీక్ష అని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని 2, 29 వార్డులో జరిగిన ఇఫ్తార్ విందులో మంత్రి అంబటి పాల్గొన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఆచరించే ఉప వాసం నిర్దిష్ట నియమాలతో కూడుకున్న జీవన విధానమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ప్రతి కార్య కర్తనూ పలకరిస్తూ స్వయంగా వడ్డించారు. ఉపవాస దీక్ష లక్ష్యం మనిషిలో దైవభీతి, దేవుడ పట్ల నమ్మకం మొదలైన మహత్తరమైన సుగుణాలను పెంపొందింపజేయడమేనని మంత్రి వివరించారు. ఇఫ్తార్ విందుకు పట్టణంలో ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, వైసీపీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాయం చేయడంలో ఉన్న సంతృప్తి వేరెక్కడా రాదు : నిరంజన్

విశాలాంధ్ర - వినుకొండ : సాటి ప్రజలకు సాయం చేయడంలో ఉన్న సంతృప్తి మరెక్కడా ఉడదని అన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు. ఒకరికి ఉపకారం చేయగలుతున్నాం అంటే మనల్ని అ స్థాయిలో ఉంచిన భగవంతుడికి ఎప్పుడు కృతజ్ఞ తలు చెప్పుకుంటూ ఉండాలన్నారు. తెలుగురాష్ట్రాల పర్యటనలో భాగంగా పల్నాడు జిల్లా విను కొండకు వచ్చిన ఆయన వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ వద్ద శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక పెద్దలు, ప్రముఖుల సమక్షంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మాట్లాడిన శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ జీవీ రమణారావు వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చేం దుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సీనియర్ న్యాయవాది నలబోలు రామకోటే శ్వరరావు మాట్లాడుతూ 25 సంవత్సరాల నుంచి శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్ర మాలు చేపడుతూ పేదలకు ఆసరాగా నిలుస్తున్నారని అభినందనలు తెలియజేశారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, తాగునీటి సరఫరాతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన మంత్రి అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పురపాలక సంఘం కౌన్సిలర్ శెట్టి ఆనంద్ సోదరి వివాహంలో మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు గుంటూరు ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, స్థానిక ప్రజాప్రతితులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కన్నా మాస్టర్ విద్యా సేవలు నిరూపమానం

- ఏఎన్‌యూ వైస్ చాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్

విశాలాంధ్ర-గుంటూరు : ఐదు దశాబ్దాలకు పైగా ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాన్ని కాలదన్ని సమాజాన్ని తనదైన దృష్టితో చూస్తూ లక్షలాది మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన కన్నా విద్యాసంస్థల అధినేత కన్నా మాస్టారు విద్యా సేవలు జాతీయస్థాయి పురస్కారానికి అర్హతగా ఉంటాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డాక్టర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో కన్నా విద్యా సంస్థల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కుటుంబానికంటే విద్యార్థులను, పాఠశాలను అమితంగా ప్రేమించే కన్నా మాస్టర్ విద్యార్థుల అభిమానిగా రెండు తరా లను తీర్చిదిద్దారని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిరకాలంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి సభ్యులుగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు అమెరికాలో నాట్స్ సంస్థ పురస్కారం అందుకున్న సందర్భంగా 'యాన్ ఐకాన్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీస్' అవార్డుతో వైస్ ఛాన్సలర్ రాజశేఖర్, కన్నా మాస్టర్, పలువురు విద్యాసంస్థల అధినేతల సమక్షంలో అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీదేవి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డాక్టర్ శారద సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలోని శారద సర్వీస్ సొసైటీస్ నిర్వాహకురాలు డాక్టర్ శారద ఉచితంగా రోగులకు చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.కె.విజయలక్ష్మి అన్నారు. వహబ్ రోడ్డులోని శారద సర్వీస్ సొసైటీలో శనివారం జాతీయ డాక్టర్ల దినోత్సవం షెన్నీమినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. మా-ఎపి వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా అధ్యక్షత వహించారు. డా.విజయలక్ష్మి మాట్లాడుతూ నేటి సమాజంలో డాక్టర్లు నిస్వార్థంగా సేవలు పేర్కొన్నారు. 3600 మంది మహిళలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించగా అందులో 24 మంది రోగులు క్యాన్సర్ వ్యాధికి గురైనట్లు గమనించారు. ముందుగా తెలుసుకోవడం వలన రోగులు ప్రాణహాని నుండి బయటపడే అవకాశం వుందన్నారు. డా.శారద చేస్తున్న సేవలను కొనియాడారు. డా.శారద మాట్లాడుతూ తను బ్రతికున్నంత కాలం సమాజసేవకు అంకితమవుతానని ప్రకటించారు. తన వలన నిలిచిన ప్రాణం తనకెంతో విలువైనదని అన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్స్ తదితరులు పాల్గొన్నారు. అందించాల్సిన అవసరం వుందన్నారు. డాక్టర్ శారద నెలకొల్పిన ధర్మ ప్రాజెక్ట్ ద్వారా గుండెపోటు వచ్చిన రోగుల కోసం గోల్డెన్ అవర్‌లో రోగుల ఇంటికెళ్ళి ఉచితంగా ఐసియు ఏర్పాటు చేసి ప్రాణాలు నిలబెట్టుతున్న ప్రయత్నం గేమ్ ఛేంజర్ కాగలదని ఆమె

నేడు వడ్డెర్ల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-మాచర్ల : ఈ నెల 31న స్థానిక నరిశెట్టి కళ్యాణ మండపంలో జరగనున్న వడ్డెర్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమెరా దుర్గారావు కోరారు. శనివారం దుర్గారావు మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఉమ్మడి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయలు, మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి హాజరవుతారన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి పెద్దఎత్తున వడ్డెరలు, అభిమానులు భారీగా తరలివచ్చి సభను విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర-రెంటచింతల : ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యలో భాగంగా పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాలోని రెంటచింతల పోలీస్ స్టేషన్ పరిధిలోని రెంటాల, మంచికల్లు, మిట్టగుడిపాడు గ్రామాలు, రెంటచింతలలోని పలు ప్రాంతాల్లో ఎస్సై కేవీ నారాయణ రెడ్డి ఆధ్వర్య ంలో కేంద్ర పోలీసు బలగాలతో, సివిల్ పోలీసులతో గ్రామాల్లోని ముఖ్యమైన మార్గాల్లో తిరుగుతూ ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా, నిర్భయంగా ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని, ఎన్నికలను సజావుగా, సాఫీగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు.

శావల్యాపురం తహశీల్దార్‌గా లక్ష్మినరసింహం

విశాలాంధ్ర-శావల్యాపురం : మండల తహశీల్దార్‌గా పూండ్ల లక్ష్మీ నరసింహం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయన నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం హనుమ సముద్రం మండలం నుంచి ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన నక్కా లక్ష్మీ లావణ్య తూర్పుగోదావరి జిల్లాకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ నరసింహంను, బదిలీపై వెళుతున్న లక్ష్మీ లావణ్యను డీటీ నాగరాజు, ఆర్ఐ నాసరయ్య, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందనలు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు

విశాలాంధ్ర-అమరావతి : అమరావతిలోని అమరేశ్వర ఘాటు వద్ద గల వాటర్ పంప్ హౌస్ దగ్గరలో బండరాళ్ల వద్ద నీటిపై తేలియాడుతూ 35 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మృతదేహం పడి ఉంది. శని వారం గమనించిన స్థానికులు అమరావతి పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు అమరావతి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ.వి. బ్రహ్మం, వారి సిబ్బంది అక్కడకు వెళ్లి మృతదేహాన్ని జాలరుల సహాయంతో నీటిలో నుంచి తీశారు. మృతుని ఒంటిపై పసుపు రంగు గీతాలు కలిగిన టీ షర్టు, ఆర్ఆర్ కంపెనీకి చెందిన నలుపు రంగు షార్ట్ ధరించి ఉన్నారు. ఈ మృతదేహాన్ని గుర్తించినట్లయితే ఈ క్రింది నెంబర్లకు తెలియజేయగలరు. సీఐ అమరావతి 9440796217,ఎస్సై అమరావతి 9440796266. సీఐ తెలిపారు.

దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణం పాత శివాలయం సెంటర్‌లో శ్రీ కోటేశ్వర స్వామి దేవస్థానం శంకుస్థాపన మహోత్సవంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. శనివారం జరిగిన భూమి పూజ కార్యక్రమాలలో అయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ పెద కరిముల్లా, జాకీర్, వివిధ హోదాల్లో ఉన్న నియోజకవర్గ పట్టణ నాయకులు, పాల్గొన్నారు.

హిందూ ధర్మానికి ప్రతీక హనుమంతుడు

విశాలాంధ్ర-గుంటూరు : హనుమంతుడు హిందూ ధర్మానికి ప్రతీక అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. గుంటూరు మారుతీనగర్‌లోని ఆంజినేయస్వామి ఆలయానికి మంత్రి శనివారం వెళ్లారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికింది. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ హిందువులు ఎలా ఉండాలి..? ధర్మాన్ని ఎలా రక్షించాలి.. లాంటి విషయాలు ఆంజినేయుడి ద్వారా ఈ ప్రపంచానికి అర్థమయ్యాయని చెప్పారు. రక్షకుడిగా, విజయప్రదాతగా హనుమంతుడిని ప్రజలంతా కొలుస్తారని తెలిపారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో మంత్రిని సత్కరించారు. ఆమె వెంట స్థానిక కార్పొరేటర్ మార్కెట్ బాబు, ఆలయ కమిటీ అధ్యక్షుడు ధూళిపాళ్ల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

స్వధర్మ సేవా సంస్థ సామాజిక సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-గుంటూరు : స్వధర్మ సేవా సంస్థ దశాబ్దన్నర కాలంగా సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, కళ, పర్యావరణ పరిరక్షణ, సేవలు అందిస్తుందటంతో పాటు సమాజంలోని లబ్ధ ప్రతిష్టులై ఇతోధికంగా సేవలందిస్తున్న ప్రముఖులకు ధర్మజ్యోతి పురస్కారాలు అందించటం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ పూర్వ ఉప సభాపతి, ప్రముఖ భాషా సేవకులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై స్వధర్మ సేవా సంస్థ 'ధర్మజ్యోతి 2024' పురస్కార ప్రధాన సభ నిర్వహించారు. సేవా సంస్థ అధ్యక్షులు కొరపాటి రామా రావు అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, శ్రీ కృష్ణమూర్తి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి, పాల్గొన్నారు.

IN THE COURT OF THE 10th ADDL. DISTRICT JUDGE COURT AT GURAZALA

E.P. No. 1 / 2017 in DISPUTE No.60 / 2014

Between:

M/s.Margadarsi Chit Fund(P) Ltd., Narasaraopet. Rep. by its Foreman/ Branch Manager. ...Decree Holder

and

Mr. B. Rama Rao and others ...JDR's

పైనెంబర్ కేసులోని 1వ JDR తాలూక ఈ క్రింది షెడ్యూలు ఆస్తులను పైకోర్టువారు **ది.15-04-2024 ఉ॥గం॥10-30ని॥లకు** పైకోర్టులో బహిరంగవేలం జరుగును. కావాల్సినవారు సదరు కోర్టు వారి షరతులకు లోబడి వేలం పాట పాడుకొన వచ్చును.

Schedule: Property situated in Guntur Dt., Narasaraopet Reg. Dt., Gurazala Sub. Reg. Dt., Gurazala(Md),Pulipadu Grama Panchayathi, Pulipadu Grama Survey No's.242 and 243 in an extent of 1.20 Acres Dry Land bounded by:

West: K.hanumaiah,
South:B.Hanumaiah,
North: Kunta,
East: B.Sivannarayana.
DHR Value : Rs.2,00,000/-.
Amin Value : Rs.4,80,000/-

Schedule: Property situated in Guntur Dt., Narasaraopet Reg. Dt., Gurazala Sub. Reg. Dt., Gurazala(Md),Pulipadu Grama Panchayathi, Pulipadu Grama Survey S.No.229/a, in an extent of 1.16 Acres Dry Land bounded by:

East:K.Ramakrishna,
South:J.Janakiramaiah,
West:B.Sivannarayana,
North: B.Appamma.
DHR Value : RS.25,000/-.
Amin Value : RS. 4,50,000/-
(శ్రీకోర్టువారి ఉత్తర్వులతో)

వేలం తేదీ. **15-04-2024.**

ఫర్దర్ హియరింగ్ తేదీ. **22-04-2024.**

M. SRINIVASA REDDY, J. CHENNA KESAVA RAO,
Advocate for DHR